సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 12, మే 2024 పేజీలు - 8

# దేవరకొండ మాజీ ఎమ్మెల్యేకు పితృవియోగం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హైద్రాబాద్ నిమ్స్ హాస్పటల్ కనిలాల్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ... రఘువీర్‌కు వారసత్వ రాజకీయం కలిసొచ్చేనా...?

- కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి లేకపోయినా ఎంపీ టికెటా..!
- రెండు నియోజకవర్గాలకే పరిచయం... గెలుపు ఏలా సాధ్యం..!
- పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కొత్తే..!
- తండ్రి పేరు చెప్తూ ప్రచారం...
- రఘువీర్ ప్రచారాన్ని పట్టించుకోని కాంగ్రెస్ కార్యకర్తలు



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ కార్యకర్తలకు తెలియని రఘువీర్‌కు టికెట్ కేటాయించడం ఏమిటని ? ఒకే ఇంట్లో రెండు టికెట్లు ఏలా సాధ్యమని పలువురు కాంగ్రెస్ నేతలు అలకబూని ప్రచారానికి దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో కుందూరు రఘువీర్‌కు వారసత్వ రాజకీయం కలిసొచ్చేనా ? కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో ఒకటే టికెట్ అని ప్రతిపాదన తెచ్చినప్పటికీ నల్గొండలో మాత్రం మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబానికి రెండు టికెట్లు రావడమేమిటని ఆ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు. ఒకే ఇంట్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేయడాన్ని సీనియర్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు జీర్ణించుకోలేకపోతున్నారు. రఘువీర్ రెడ్డికి కూడా నల్గొండ లోక్‌సభ పరిధిలో పెద్దగా పేరున్న వ్యక్తి కాదు. నాగార్జునసాగర్, మిర్యాలగూడ తప్పా ఏ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలకు పరిచయం కూడా లేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దగా పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం తండ్రి పేరు చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్నారు తప్పా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వ్యక్తి కాదని పలువురు విమర్శలు చేస్తున్నారు. పైకి మాత్రం రఘువీర్‌కు ఓటు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ వారు మనస్పూర్తిగా లేరని తెలుస్తుంది. ముఖ్యంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఉత్సాహంగా గెలుపుకోసం ప్రచారం చేయడం లేదని ఆ పార్టీ నేతలే కొంతమంది బాహాటంగా పేర్కొంటున్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి అంత ఈజీగా గెలిచే సూచనలు లేవంటున్నారు. ముఖ్యంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పక్షాలైన బీజేపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ నుండి బరిలో ఉండగా బీజేపి నుండి శానంపూడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డిలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. నల్గొండ పార్లమెంట్ సిట్టింగ్ స్థానమైన కాంగ్రెస్ ఈ సారికూడా గెలుపొందుతామనే లక్ష్యంతో ముందుకు వెళ్తుండగా బీజెపి కూడా ఏలాగైనా నల్గొండ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేస్తుకోవాలనే ధీమాతో కేంద్రమంత్రులు, జాతీయ నాయకులతో సభలు, రోడ్ షోలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిన మాయమాటలకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించకపోయిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపిస్తారనే నమ్మకంతో ఆ పార్టీ నాయకత్వం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో పాటు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ప్రచారం కొనసాగిస్తున్నప్పటికీ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసేందుకు సుముఖత చూపడం లేదని తెలుస్తుంది. లోక్‌సభ ఎన్నికలు అన్ని పార్టీలకు దడ పుట్టిస్తున్నాయి. ఒక వైపు ఎండ వేడి... మరో వైపు ప్రచార వేడితో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నల్గొండ పార్లమెంట్ నుండి 3 ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, ఇండిపెండెంట్ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. నల్గొండ లోక్‌సభ పరిధిలో మొత్తం 17 లక్షల 25వేల 465 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మే 13న పోలింగ్ ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే భానుడి ఉగ్రరూపంతో కార్యకర్తలు పెద్దగా కలిసిరావడం లేదు. జనసమీకరణ చేయడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం కష్టతరంగా మారిందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఏదీ ఏమైనప్పటికీ నల్గొండ లోక్‌సభకు త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలిచే అవకాశాలు కనిపించడం లేదని బీజేపి బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా ప్రచారాన్ని పెద్ద ఎత్తున కొనసాగిస్తూ చాపకింద నీరులా పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలు, పట్టణాలు చుట్టుముట్టి అధికార పార్టీ పై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకుంటూ గెలుపొందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

# వైభవంగా రెండవ రోజు భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం తోళక్కంతో

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో రెండవ రోజుఅత్యంత వైభవంగా జగదాచార్యులైన భగవద్రామానుజుల వారి తిరునక్షత్రం తోళక్కంతో శనివారం రోజు నిర్వహించారు. 12 వరకు ఈ ఉత్సవం కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు ఆద్వర్యంలో జరుగగా, దేవస్థాన అధ్యాపక మరియు 6 ప్రబంధ పారాయణదారులు పాల్గొన్నారు.



# ఎంపీ ఎన్నికల్లో 90-శాతం ఓట్లు పోలయ్యేవిధంగా చూడాలి

## కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్



నల్గొండ జిల్లా బ్యూరో

ఈనెల 13న పార్లమెంటు ఎన్నికలకు జరగనున్నపోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం ఓట్లు పోలయ్యే విధంగా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పిలుపునిచ్చారు. ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన క్యాండిల్ వాక్‌ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఎన్.జి.కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు వచ్చిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం మంచి శాంతి యుత వాతావరణంలో ఉన్న నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంలో 61,000 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని, అయితే గతంలో 61 నుండి 64% ఓటింగ్ నమోదైనట్టు తెలుస్తున్నదని, అలాకాకుండా ఈనెల 13న లోక సభకు జరుగనున్న పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లోక సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతుందని, అందరూ వచ్చి ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని అన్నారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు కొత్తగా 601,000 మంది నూతన ఓటర్లుగా నమోదయ్యారని, మన భవిష్యత్తు కోసం, మన కోసం తప్పనిసరిగా ఓటు వేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యానికి ఒక వెలుగును తీసుకువచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు వేస్తామని క్యాండిల్ వాక్‌కు వచ్చిన వారందరి చేత ఎన్నికల వ్యయపరిచిలకలు, జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం క్యాండిల్స్ చేత పట్టుకొని క్యాండిల్ వాక్‌ను నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈవో స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఇతర జిల్లా అధికారులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, మహిళలు తదితరులు ఈ క్యాండిల్ వాక్‌లో పాల్గొన్నారు.

# హెూమ్ గార్డులకు ఎన్నికల విధుల్లో నిర్వహించవల్సిన విధుల గురించి వివరించిన నగర అదనపు పోలీస్ కమిషనర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకుగాను శనివారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో హోమ్ గార్డ్స్,సిటీ పోలీస్,కర్ణాటక రాష్ట్ర హోమ్ గార్డుల సేవలను ఎన్నికల్లో వినియోగించేందుకుగాను నగర పోలీస్ కమీషనర్,అదనపు కమీషనర్ లా అండ్ ఆర్డర్,పోలీస్ హెడ్ క్వార్టర్స్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్స కార్ హెడ్ క్వార్టర్స్,టి.ఎస్.ఎన్.ఏ.బి.,టి.ఎస్.ఐ.సి.సి.సి.,ట్రాఫిక్,ఉమెన్ సేఫ్ట్ వింగ్,సి.సి.ఎస్. పోలీసు అధికారులతో నగర పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల్లో నిర్వహించిన విధుల గురించి దిశ,నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేవ రకు పోలీసు అధికారులు,పోలీసులు,హోమ్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ కేంద్రాలవద్ద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అక్రమంగా ప్రజలను వాహనాల్లో తరలించడం,200 మీటర్లలోపు పోలింగ్ కేంద్రాలవద్ద ఏవరుకూడ సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి అక్రమంగా సెల్‌ఫోన్ తీసుకువెళ్ళేవారిపట్ల పూర్తి నిఘాను ఉంచాలని,ఆయా పార్టీల అభ్యర్థులు,నేతలు బస్తీల్లోకివెళ్ళి ఏలాంటి ప్రచారం చేయకుండా తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన నియమ నిబంధనలను కచ్చితంగా అమలు పరిచే మనందరిమీదే ఉందని నగర అదనపు పోలీస్ కమీషనర్ తెలిపారు.

## వ్యభిచారం గృహంనుంచి మైనర్ బాలికను రక్షించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్స్ టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ టీమ్‌లు సంయుక్తంగా వ్యభిచారం గృహంమీద దాడి నిర్వహించి,వ్యభిచార కూపంలో బందీ అయిన ఓ మైనర్ బాలికను విముక్తి కలిగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....జూబ్లీహిల్స్‌కు చెందిన పి. లక్ష్మి (38),ఆమె వృత్తిరీత్యా సినీ ఆర్టిస్టుగా పనిచేస్తుంది. సినీ రంగంలో ఆమెకు లభించే ఆదాయం పెద్దగా సరిపోకపోవడంతో,తన నివాసాన్నే వ్యభిచార గృహంగా మార్చివేసి,గుట్టుగా వ్యభిచారం వృత్తిని ప్రారంభించింది. ఇదిలా ఉండగా నిందితురాలు లక్ష్మి ఓ మైనర్ బాలికను చిన్నప్పటినుంచి ఇంట్లోనే తన బిడ్డగా పెంచుకుంది. మైనర్ బాలికను నిందితురాలు గత రెండు సంవత్సరాలుగా వ్యభిచారం వృత్తిలోకి దిగమంటూ బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించింది. దీంతో అందుకు ఆ మైనర్ బాలిక నిరాకరించడంతో నిందితరురాలు ఆమెను కర్రతో కొట్టడం,బలవంతంగా ఇనుప రాడ్‌ను కాల్చి మైనర్ బాలిక శరీరంమీద వాతలు పెట్టి తీవ్రంగా హింసించేందని ఆమె తెలిపారు. ఆ బాలిక పాఠశాలకు వెళ్ళకుండా చదువును మానివేయించి,ఆమె జుట్టునుకూడ కత్తిరించి మానసిక వేధింపులకు పాల్పడేదని,తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ బృందం ఒక్కసారిగా వ్యభిచారం నిర్వహిస్తున్న నిందితుడి గృహంపై దాడిచేసి, మైనర్ బాలికను రక్షించి, నిందితురాలిని అరెస్టుచేసి,ఆమెకు సహకరిస్తున్న వారిమీదకూడ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య,ఎస్.ఐ.లు బి. అర్వింద్ గౌడ్,జి.నవీన్,సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీనే మరోసారి ప్రధాని కాబోతున్నారు :తోకల శ్రీనివాస్‌రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 10) : భారతదేశ ప్రధాన మంత్రిగా బీజేపీ ఆద్వర్యంలో నరేంద్రమోదీ మరోసారి కాబోతున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నిల ప్రచారంలో భాగంగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర, ముచ్చింతల్ గ్రామాల్లో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దత్తుగా ఎన్నిల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన ప్రజలనుద్ధేశించి మాట్లాడుతు... దేశప్రగతికి బీజేపీ నరేంద్రమోదీనే కావాలని దేశవ్యాప్తంగా ప్రజలంత ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకు జూన్ 4న ఫలితాలు వస్తాయన్నారు. భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో ఎన్‌డీఏ 410 స్థానాల్లో విజయం సాదించబోతుంది అందులో చేవెళ్ల మొదటి స్థానంలో వుండబోతుందన్నారు. కేంద్ర పథకాలు ఈరోజు ప్రతీకుంటుంబానికి అందుతున్నాయి అందుకు గత ఐదు ఎళ్లుగా బియ్యమిస్తుంది ఎవరంటే ప్రజలే మోదీ ఇస్తున్నారన్నారు. భారతదేశం సురక్షితంగా వుండాలంటే నరేంద్రమోదీనే ప్రధానిగా వుండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రధాని మోఓదీపై బీజేపీపై అనవసమైన ఆరోపణలు చేస్తున్నారు. దేశప్రజలు గమనిస్తున్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరోసారి భంగపాటు తప్పదన్నారు. అందరు కమలంపువ్వు గుర్తుపై ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీజేపీ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య, జిల్లా బీజేపీ కార్యదర్శి చంద్రయ్య, తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజలంతా కాంగ్రేస్ పార్టీతోనే వున్నారు తేరుపల్లి రమేష్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 11) : చేవెళ్ల పార్లమెంటు కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డికి మద్దత్తుగా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దతూప్ర గ్రామంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు తేరుపల్లి రమేష్ ఆద్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు... చేవెళ్ల కాంగ్రేస్ అభ్యర్థి రంజీత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం నియోజక వర్గంలో ప్రజలంతా కాంగ్రేస్ పార్టీతోనే వున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రజలకు ఆరు గ్యారంటీలతో మంచి లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లీమెంటులో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు భారీ మెజార్టీని ఇవ్వబోతున్నారన్నారు. దేశాభివృద్ధి తారతమ్యం లేకుండా సామాజిక న్యాయం జరగాలంటే దేశంలో కాంగ్రేస్ పార్టీ ప్రభూత్వమే రావాలి అందుకు బీజేపీని మోడీని ఓడించడానికి ప్రజలు సంకల్పం తీసుకున్నారన్నారు. అందరు కాంగ్రేస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని అన్నారు.

## శంకర్ పల్లిలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### బిజెపిలో చేరిన శంకర్ పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

శంకర్ పల్లి మేజర్ న్యూస్(మే 11) శంకర్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఆయన బిజెపి పార్టీలో చేరారు. ఎన్నికలు రెండు రోజులు మిగిలి ఉండగా ఒక్కసారిగా ఆయన బిజెపిలో చేరడంతో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ తగిలినట్టు అయింది. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో వికారాబాద్ లో జరిగిన బిజెపి అగ్ర నేతల సమావేశం అనంతరం ఆయన బిజెపి పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయనతో పాటుగా చందిప్ప ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు దండు రామ్మోహన్ లు సైతం బిజెపి లో చేరారు. అయితే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు. ఉన్నట్టుండి బిజెపిలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీకి మండలంలో పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు.

## బిజెపికి ఓటు వేయండి

### గడపగడపకు శ్రీరామ కాలనీలో బిజెపి నాయకుల ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో బిజెపికి ఓటు వేయాలని 20వ వార్డు బిజెపి నాయకులు గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ నేత ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీరామ కాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

### ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 11):చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ప్రజలను కోరారు బిఆర్ఎస్ 18వ వార్డు ఇన్చార్జి గుండు నర్సింగ్. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే జరుగుతుందని అన్నారు. ప్రజలు గ్రహించి బిఆర్ఎస్ కు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు.

## రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయండి

### మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):రామరాజ్యం కోసం బిజెపికి ఓటు వేయాలని ప్రజలను కోరారు మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణుగౌడ్. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణు గౌడ్ మాట్లాడుతూ.దేశంలో రామరాజ్యం రావాలంటే మరోసారి కేంద్రంలో మోదీ ప్రధానమంత్రి కావాలని అన్నారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి దేశంలో మోదీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి,బిజెవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోస్త్ ఆన్‌లైన్ ద్వారా డిగ్రీ అడ్మీషన్ల ప్రక్రియ ప్రారంభం

## త్రివేణి డిగ్రీ కళాశాల, విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి



కోదాడ, మేజర్ న్యూస్ : దోస్త్ ఆన్‌లైన్ ద్వారా డిగ్రీ అడ్మీషన్ల ప్రక్రియ ప్రారంభమైందని త్రివేణి డిగ్రీ కళాశాల, విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు సైన్స్, కామర్స్, ఆర్ట్స్ కోర్టులలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా అడ్మీషన్ పొందవచ్చుని తెలిపారు. కళాశాల బ్రోచర్ విడుదల చేశారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందించి సత్కరించారు. 10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థిని కె భావనను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. డీఈఓ అశోక్ కుమార్, డీన్ వీరారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని కె భావన విద్యార్థిని తల్లిదండ్రులు శేఖర్, సుమిత్రాదేవి పాల్గొన్నారు.

# ప్రారంభమైన మరకత మహాలక్ష్మి

## ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



కోదాడ, మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని మరకత మహాలక్ష్మి ఆలయం ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 14వ తేదీ వరకు వేడుకలు జరగనున్నాయి. ఉదయం గోపూజ, అమ్మవారి అభిషేకం, వివిధ పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వెంకటయ్య, యాదా ఉపేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్, కోటేశ్వరరావు, కె సత్యనారాయణ, వీరబాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ఎంతో పవిత్రమైనదని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతున్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది? మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నందుకు రోడ్ యాక్సిడెంట్లో చనిపోయిన బీఆర్ఎస్ కార్యకర్తకు రెండు లక్షల ఆర్థిక సాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల్ వంగపల్లి గ్రామంలో గతంలో వంగపల్లి నుంచి యాదగిరిగుట్టకు వ్యవసాయ పొలం వద్దకు బైక్ పై వెళ్తున్న జోగు చంద్రయ్య చనిపోయారు. అందుకు బిఆర్ఎస్ పార్టీలో పార్టీ సభ్యత్వం తీసుకున్నందుకు శనివారం ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయలను చెక్కును అతని కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి చేతిల మీదుగా వారి కుటుంబం సభ్యులు జోగు బాలరాజు, కొడుకు భాను ప్రసాద్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి, మాజీ అధ్యక్షుడు గుర్రం శంకర్, కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కానుగు భిక్షం గౌడ్, ఉప సర్పంచ్ ర్యాపాక స్వామి, ఆచ్చిన మల్లయ్య, ఎడిపల్లి స్వామి, చిన్న మల్లయ్య, వంగపల్లి హమాలీ సంఘం అధ్యక్షుడు జోగు జంగయ్య, పూజారి జాంగిర్ గౌడ్, మాటూరు స్వామి గౌడ్, రాపాక మహేందర్, ఏడిపల్లి కృష్ణస్వామి, జోగు అంజయ్య గోదుమ బీరయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలో వెంకిర్యాల గ్రామానికి చెందిన అరె ప్రశాంత్ చిన్న వయస్సులో మృతి చెందారు.శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రశాంత్ దశదిన కర్మకు 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు,8వ మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ మాట్లాడుతూ అరె ప్రశాంత్ అతి చిన్న వయస్సులో మృతి చెందడం బాధాకరం అన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ స్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, టంగుటూరి గణేష్, శివ, విశ్వనాథ్, మహేందర్, శ్రీనివాస్, భాస్కర్, శ్రీరాములు, ఎల్లేష్ గౌడ్, వెంకటేష్, సురేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన ఆకుల నర్సయ్య ఇటివల మృతి చెందగా వారి కుటంబ సభ్యులను శనివారం గ్రామనికి చెందిన కృషి యూత్ సభ్యులు పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కృషి యూత్ వ్యవస్థాపక సభ్యులు లింగమల్లు, ప్రశాంత్, నరేష ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్తు షాక్ బాదితునికి బిజెపి ఆర్థిక సహాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన వీరమల్ల ప్రభాకర్ ఇటీవల విద్యుత్తు షాక్ గుర్రై తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య నాయకులతో కలిసి శనివారం ప్రభాకర్ ఇంటికి వెళ్లి పరామర్శించినారు.అనంతరం రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల శంకర్, స్వామి మాదాసు, సత్యనారాయణ వనం, వీరస్వామి, వనం గిరి, దోటి కుమార్, మాదాసు అభిరామ్, కట్ట పవన్, వనం గణేష్, వీరమల రాఖి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నిబంధనలలో భాగంగా మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ జూకురు సైదులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి మద్యం, డబ్బుల అక్రమ తరలింపునకు పాల్పడే వారిని నివారించడం కోసం వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ప్రత్యేక పోలీస్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా లైన్స్ క్లబ్ ఎన్నిక

నూతనకల్, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శనివారం మండల కేంద్రంలోని మాతా జనరల్ హాస్పిటల్ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు.నూతన అధ్యక్షుడిగా ఏలేటి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా పన్నాల మల్లారెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, కార్యదర్శిగా బందు కృష్ణయ్య, కోశాధికారిగా నాగం సుధీర్ రెడ్డి, ఎల్ సిఐఎఫ్ కోఆర్డినేటర్‌గా షేక్ నాగుల్ మీరా, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సాబాది వెంకటరెడ్డి, తండు సత్య నారాయణ, బాషణ పల్లి మల్లయ్య, తొట్ల ప్రభాకర్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్‌గా నాగం సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్మన్ గా తీగల శ్రీధర్ రెడ్డి, మెంబర్షిప్ చైర్మన్‌గా కోన గంగరాజు, సర్వీస్ చైర్మన్‌గా షేక్ యాకూబ్ అలీ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల పరిశీలకులుగా సాబాది వెంకటరెడ్డి వ్యవహరించారు.తదుపరి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మాతా హాస్పిటల్ వెనుక ఉన్న బజారుకు ఇరువైపులా 10 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బయ్య రవీందర్, సాదు రామకృష్ణ రెడ్డి, దీకొండ వీరన్న కార్యక్రమంలో పాల్గొని క్లబ్‌లో నూతన సభ్యత్వం తీసుకున్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బ సాయిలు ఇటీవల మృతి చెందగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, నాయకులు అనిల్, కృష్ణ, లింగన్న, శరత్, సతీష్, బిక్షం, సైదులు, వెంకన్న, మహేష్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నోటు రహిత ఓటుతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది

## అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్ గౌడ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓటును నోటుకు అమ్ముకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని అప్పుడే ప్రజాస్వామ్యం పెరగవెల్లుతుందని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్ గౌడ్ అభ్యర్థించారు. ఈ మేరకు తాను బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ డిసిపి బద్రీనాథ్ తో కలిసి మాట్లాడారు. తన పార్టీ తరవున సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నానని వెల్లడించారు. తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు. అవినీతి లేని బంధుప్రీతి లేని పాలన అందించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. ఓటును నోటుకు అమ్ముకోవద్దని అలా చేస్తే లంచం తీసుకున్నట్లేనని అన్నారు. ఇప్పుడున్న పార్టీలన్నీ డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచి అవినీతిలో కూరుకు పోతున్నాయని గుర్తు చేశారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడంలో ఎలక్షన్ కమిషన్ సైతం విఫలమైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాజ్యాంగం చట్టాలు అగ్రకులాలకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. దేశంలో 70 కోట్ల జనాభా ఉన్న బీసీలు ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే నిజమైన ప్రజాస్వామ్యం గెలిచినట్లు అవుతుందని అన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులందరికీ సెక్యూరిటీ అందజేస్తున్న ఎలక్షన్ కమిషన్ తన విషయంలో చిన్నచూపు చూస్తుందని ఆవేదన చెందారు. తన సెక్యూరిటీపై డిజిపి ఆర్డర్స్ ఇచ్చిన లోకల్ అధికారులు వాటిని పాటించడం లేదని ఆక్రోషించారు. తన పార్టీ కూడా ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం రిజిస్టర్ అయిన పార్టీయేనని, కానీ తన విషయంలో మిగిలిన పార్టీల అభ్యర్థులకు భిన్నంగా ప్రవర్తిస్తుండడం తనకు బాధగా ఉందని వాపోయారు. ఈ తారతమ్యాలు పోవాలంటే ఓటర్లు నిజమైన నాయకులను ఎన్నుకున్నప్పుడే అంబేద్కర్ కలలుగన్న ప్రజాస్వామ్యానికి అర్థం చేకూరుతుందని వెల్లడించారు. కనుక ప్రజలు సికింద్రాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఉంగరం గుర్తుపై తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలువునిచ్చారు.

# బిజెపికి మద్దతు తెలిపిన ముస్లిం రాష్ట్రీయ మంచ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశాన్ని విశ్వ గురువుగా నిలిపిన బిజెపికి ముస్లింల తరవున మద్దతు తెలువుతున్నామని ముస్లిం రాష్ట్రీయ మంచ్ నేతలు ప్రకటించారు. శనివారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని మోడీపై ఎన్నికల ప్రచారంలో తమ అక్కసును వెళ్లగక్కడం ఆందోళనకరంగా ఉందని అన్నారు. ముస్లింలు అడగని రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కాంగ్రెస్ నేతలు వివిధ రాష్ట్రాల్లో అసత్య ప్రచారం చేయడం తమను ఆశ్చర్యపరుస్తుందని అన్నారు. తమ జాతి అభివృఎద్ధి చెందాలి అంటే నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో ఉంటే చాలు అని అన్నారు. ఇవి రెండు .. బీజేపీ పాలనలోనే తమకు సాధ్యమవుతుందని చెప్పారు. ప్రధాని మోడీ అనని రిజర్వేషన్ల తొలగింపు నాటకంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నట్లు చెప్పారు. దేశంలో సోదర భావంతో కలిసి ఉంటున్న హిందూ, ముస్లింల మధ్య కాంగ్రెస్ తన మాటలతో వైరుధ్యాన్ని పెంచుతుందని చెప్పారు. బిజెపి పార్లమెంట్ అభ్యర్థులైన కిషన్ రెడ్డి, మాధవి లత లను ఈ ఎన్నికల్లో గెలిపించాలని నగరంలోని



ముస్లింలకు పిలువునిచ్చారు. రాష్ట్రంలోని ముస్లింలు సైతం బిజెపి అభ్యర్థుల గెలువుకు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ లు ఇలియాజ్ అహ్మద్, అబూబకర్ నక్వి, రీజనల్ కన్వీనర్ ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో మరణించిన ప్రవాసి కూలీలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## జన్ సేవ సంఘ్ నేతల డిమాండ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బాచుపల్లి లో బిల్డర్ నిర్లక్ష్యంతో భవన శిధిలాల కింద పడి మరణించిన 7 మంది ప్రవాసి కూలీలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జన్ సేవా సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు ఆర్.పి.సింగ్, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రంజన్ చౌబే లు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు... బిల్డర్ నిర్లక్ష్యం కారణంగా మరణించిన ప్రవాసి కూలీలకు రూ. 50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 20 లక్షలు నష్టపరిహారంగా ప్రభుత్వం చెల్లించాలని కోరారు. తాము సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా వారు నివసిస్తున్న ప్రాంతం తమకు ఆశ్చర్యాన్ని కల్పించిందని అన్నారు. బిల్డర్ వారు నివసించేందుకు కనీస వసతులు సైతం కల్పించకుండా, జంతువుల కంటే హీనంగా వారి పట్ల ప్రవర్తించాడని అన్నారు. ప్రవాసి కూలీలు చనిపోతే వీరి మరణం పై రాష్ట్రములోని ఏ ఒక్క ప్రధాన పార్టీ నోరు మెదపకపోవడం దురదృఎష్టకరమని ఆవేదన చెందారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చి కూలీలుగా పనిచేస్తున్న వారి పట్ల గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు హెచ్ఎండిఏ పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. నిత్యం ఇటువంటి ప్రమాదాలు నగరంలో జరుగుతున్న జిహెచ్ఎంసి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో వలస కూలీలుగా పనిచేస్తున్న వారి పట్ల ప్రవాశీల పాలసీ తెచ్చి వారి సంక్షేమానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రవాసి కూలీల సంక్షేమం పట్ల ప్రధాన పార్టీలు తమ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకపోవడం తమను గాయపరిచిందని అన్నారు. కనుక రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రవాసి కూలీల మద్దతు ఏ పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తమ సంక్షేమానికి అండగా నిలిచే పార్టీకే తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ట్రెజరర్ బినిత్ కుమార్ సింగ్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు సుసీర్ శ్రీ వాత్సవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి మునావర్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి – ఈటల జమున

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన శనివారం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న బైరమల్ గూడ మహిళా భవన్ ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా ఈటల జమున పాల్గొన్నారు. జై బీజేపీ నినాదాలతో అడుగడుగున ఈటల జమున కి నిరాజనాలు పలికిన వివిధ మహిళా సంఘం సభ్యులు బీజేపీ శ్రేణులు స్థానికులు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమకారులు ప్రతిక్షణం అభివృఎద్ధి కోసం పాటుపడే వ్యక్తిత్వమున్న ఈటల రాజేందర్ అని, ఈటల రాజేందర్ ని గెలిపిస్తే ప్రధాని మోదీ తో మాట్లాడి మల్కాజ్ గిరి కి కావాల్సిన నిధులు అన్నీ తీసుకొస్తాడని నియోజకవర్గం డివిజన్ అభివృఎద్ధి చెందుతుందని తెలియజేశారు.ప్రపంచమంతా మోదీ మోదీ అంటుంది ఈ ఎన్నికలు దేశం కోసం మోడీ ప్రధాని కావడానికి జరుగుతున్న ఎన్నికలు .నిరంతరం సబ్బండ వర్గాల ప్రజల కోసం,మహిళల సాధికారత కోసం విద్యార్థుల కోసం పేద వర్గాల కోసం పనిచేస్తూనే ఉండే నాయకుడు.సుభిక్ష సుస్థిర ప్రశాంతమైన దేశం కోసం మోదీ ని, ఈటల రాజేందర్ ని నిండుమనసుతో



ఆశీర్వది కమలం వువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ మహిళా నాయకురాలు రజిత, బిజెపి మహిళ నాయకురాలు కవిత, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, కృఎష్ణ గౌడ్, శ్రవణ్ కుమార్, బాలకృఎష్ణ రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీకాంత్, తిరుపతి, వేణుగోపాల్, శ్రీధర్ గౌడ్, మల్లేష్, కోయిలకొండ సాయి, స్వామి గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి రోజు ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో తెర పడనుంది. ఈ నెల 13న ఎన్నికలు జరగనున్నాయి. నిబంధన ప్రకారం పోలింగ్కు 48 గంటల ముందు ప్రచారం ముగించాలి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలతో అభ్యర్థుల ప్రచారం ముగియనుంది. సోమవారం లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి ఎం.పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఆఖరి రోజైన నేటి సాయంత్రం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ .ఎం.సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ లోని దుర్గా మాత ఆలయం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మన్న కే.ఎస్.ఆర్ ని శాలువాతో సత్కరించిన అనంతరం 33వ డివిజన్ మొదలుకుని, 32, 31 వ డివిజన్లలో ప్రచారం కొనసాగించారు. ఈ ప్రచారంలో భాగంగా కే. ఎస్.ఆర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చాలంటే, అండదండగా ఉండే ఆపన్న హస్తం కావాలన్నారు. గత పదిహేను రోజులుగా సాగిస్తున్న ప్రచార కార్యక్రమానికి ప్రజలు ఇచ్చిన ఆదరణ మొదటి రోజు నుండి నేటివరకు తగ్గకుండా ఉండడం విశేషమన్నారు. మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ అధ్యక్షులు సర్ల లక్ష్మన్న, ఉపాధ్యక్షులు ఎన్.బాలకృఎష్ణ, 32వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొలన్ శీనన్న అభిమానులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్‌కు తోడుగా క్రైస్తవులు నిలవాలి

## భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ నేతలు వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాహుల్ గాంధీకి మద్దతుగా క్రైస్తవులు నిలబడాలని, క్రైస్తవులు ఏ పార్టీలో ఉన్న సెక్యులర్ కాంగ్రెస్ కు ఓటు వేయాలని భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ నేతలు పిలువునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం తామంతా అండగా నిలబడతామని వారు వెల్లడించారు. శనివారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. క్రైస్తవ సహోదరులంతా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పద్ధతి ప్రకటిస్తున్నామని అన్నారు. పది సంవత్సరాలు మోడీకి దేశ ప్రధానిగా అవకాశం ఇస్తే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తూ క్రైస్తవులకు రక్షణ లేకుండా చేశాడని ఆవేదన చెందారు. మణిపూర్ లో జరుగుతున్న ధమనకాండపై దేశ ప్రధానిగా మోడీ నోరు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. రిజర్వేషన్ల రద్దు సిఏఏలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని చెప్పారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్కు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ వస్తేనే మైనారిటీల హక్కులకు రక్షణ కలుగుతుందని నొక్కి చెప్పారు. క్రైస్తవులు ఐక్యమత్యంతో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్కు ఓటు వేస్తే 16 ఎంపీ సీట్లు సునాయాసంగా గెలుస్తుందని అన్నారు. కనుక ఈ ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పి ఇండియా కూటమికి క్రైస్తవ సహోదరులు అండగా నిలవాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోని అమ్మకు 16 ఎంపీ సీట్లు గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి క్రైస్తవుడు ఓటు వేయాలని పిలువునిచ్చారు. తెల్లవారిని తరిమిన మనం బిజెపి ని కూడా తరమాలని ప్రకటించారు. ఈ సమావేశంలో తెలంగాణ క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్ ఎస్తర్ రాణి, బిషప్ భాస్కర్, రాధా మాథ్యూస్, టిపిసిసి మైనారిటీ కార్యదర్శి కెనడి,నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భరత్, టిపిసిసి సెక్రెటరీ వెంకట్రాజ్, భరత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటూ రేడియాలజీలోని పలు కీలక అంశాలపై డా. గ్యాన్ పి లాల్ సదస్సు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలంగాణా చాప్టర్ ఆఫ్ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో డా. గ్యాన్ పి లాల్ సదస్సును బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కు చెందిన ఆడిటోరియంలో జరుగుతోంది. ఈ సదస్సును ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఇండియన్ కాలేజి ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ నిర్వహిస్తున్నారు. శనివారం, ఆదివారం లలో రెండు రోజుల పాటూ నిర్వహించబడే ఈ సదస్సు ప్రత్యేక ప్రారంభోత్సవ కార్యక్రమంలో మొదలైంది. జసాంప్రదాయ పద్దతిలో జ్యోతి ప్రజ్వళన ద్వారా ఈ రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ డా. యల్ మురళీకృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ వారు ముఖ్య అతిథిలుగా హాజరవ్వగా బసవతారకం సీఈఓ డా. కె కృాఎష్ణయ్య, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. కె కృాఎష్ణయ్య మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణలో రేడియాలజీ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆధునిక శాస్త్ర సంకేతిక విజ్ఞానం వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న తీరు వైద్యులకు సవాలుగా మారుతోందన్నారు. అందుబాటులోనికి వస్తున్న ఆదునిక విజ్ఞానాన్ని ఎప్పటికవుడు తెలుసుకొంటూ రోగులకు మంచి సేవలు అందించాలని సూచించారు. అలానే తమ తమ అనుభవాలను ఇతరులతో ఆర్టికల్స్ ను పబ్లిష్ చేయడం ద్వారానే కాకుండా ఇలాంటి సదస్సుల ద్వారా పంచుకోవాలని అంటూ హాస్పిటల్ పరిశోధనా విభాగం ఈ దిశగా ఎంతో కృాఎషి చేస్తుందని వివరించారు.డా. యల్ మురళీకృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ మాట్లాడుతూ సంస్థ ఏటా వైద్యుల కోసం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. అంతే గాకుండా సంస్థ సభ్యులుగా ఉన్న వైద్యులకు ఎన్నో సదుపాయాలు కలిపిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా వైద్యులకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా వైద్యులు ఎప్పటికవుడు కొత్త పరిజ్ఞానాన్ని అందివుచ్చుకోవడానికి దోహదపడుతోందని వివరించారు. అనంతరం డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ వారు మాట్లాడుతూ దేశంలో రేడియాలజీ విభాగానికి చెందిన అంశాలపై అవగాహన మరియు ఆధునిక పరిజ్ఞానాన్ని ఎప్పటికవుడు వైద్యులకు అందించడానికి తీవ్రంగా కృాఎషి చేస్తోందని వివరించారు. ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహిస్తామని వెల్లడించారు.అంతకు ముందు హెచ్ఓడి డా కె వీరయ్య, రేడియలజీ విభాగం, కార్యక్రమానికి హాజరైన వారికి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ కార్యక్రమానంతరం నేడు మొదటి రోజు రేడియాలజీ కి చెందిన పలు సాంకేతిక అంశాలపై నివుణులైన వైద్యులు ప్రసంగించారు. హాజరైన వైద్యులు, వైద్య విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు లేవనెత్తిన సందేహాలను సమాధానమిచ్చారు. రేవు రెండో రోజు సదస్సు కొనసాగి సాయంత్రం ముగియనుంది. ఈ కార్యక్రమం లో డా. ఎ అంబరసు, ఛైర్మన్, ఇండియన్ కాలేజీ ఆఫ్ రేడియాలజీ ఇమేజింగ్ డా. యల్ మురళీ కృాఎష్ణ, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా అమిత్ దిసావల్, సెక్రటరీ, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా. టి రమేష్, ప్రెసిడెంట్, తెలంగాణ చాప్టర్, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ డా పి కృాఎష్ణ మోహన్, సెక్రటరీ, తెలంగాణా చాప్టర్, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ లతో పాటూ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ మరియు తెలంగాణా చాప్టర్ ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ కు చెందిన ఆఫీర్ బేరర్లు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాపై కాంగ్రెస్ కుట్రలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరలేపింది. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎలాగైనా ఓడించేందుకు నీచ రాజకీయాలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కమలం వువ్వు గుర్తు ఈవీఎం పై రెండవ స్థానంలో ఉండగా.. నాలుగో స్థానంలోని కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేయాలంటూ ఫేక్ న్యూస్ ను సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. చేవెళ్ల ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి తెరలేపింది. ఈ విషయాన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసింది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీత రెడ్డి స్వయంగా బి ఆర్ కే భవన్ కి వెళ్లి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని, కుట్రకు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నకిలీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అసలు ప్రచారంలో ఎక్కడ కనిపించలేదని, నిజమైన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని దెబ్బతీయాలని కుట్రలో భాగంగానే ఈ తతంగం జరుగుతుందని ఆమె ఆరోపించారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కి అసలు ఎలక్షన్ కమిషన్ నాలుగవ స్థానాన్ని కూడా కేటాయించలేదని కొండా సంగీత రెడ్డి స్పష్టం చేశారు.

## స్వేచ్ఛగా-నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి : జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగింపు దశకు దశకు వస్తున్న నేపథ్యంలో ఈ చివరి గంటలు ఎంతో కీలకమైనవని,ఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా,ప్రశాంతంగా జరిగేలా పకడ్బందిగా నిర్వహించాలని హైదరాబాద్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ.,ఏ.సి.పి.,నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు ఏన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా ఏ.ఆర్.ఓ.లు,ఏ.సి.పి.లు,పోలింగ్ సిబ్బంది పకడ్బందిగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు ఫర్నిచర్,తాగునీను,కరెంట్, టాయిలెట్స్, షామియానా, కూలర్లు ఏర్పాటు చేయాలన్నారను. ఏన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ (ఎస్.ఓ.పి.)ను ఖచ్చితంగా అనుసరించాలని, ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టి.,ఎస్.సి.సి. పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ప్రసంగిస్తూ ఎన్నికల్లో చివరి గంటలు ఎంతో కీలకమైనవని,ఈ.వి.ఎం.ల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంను వీడియోగ్రాఫి చేయాలని ఆయన సూచించారు. ఈ.వి.ఎం.ల నిర్వహణ ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. మే,11 సాయంత్రం 5గంటలనుంచి మే,13 సాయంత్రం 6.00 గంటలవరకు ఏలాంటి రాజకీయ ప్రచారం,పాదయాత్రలు జరుగకుండా చూడాలని,ప్రచార సామాగ్రిని సీజ్ చేయాలన్నారు. మద్యం దుకాణాలను మూసివేయాలని, ఏన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ.వి.ఎం. మిషిన్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్ళేందుకు వాహనాల పరిస్థితిని ముందుగానే సెక్టోరల్ అధికారులు పరిశీలించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లవరకు ఏవరుకూడా గుడిగూడవద్దని,100 మీటర్లలోపు నిలబడకుండా ఏ.ఆర్.ఓ.లు ,పోలీస్ అధికారులు చూడాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలవద్ద ప్రింటర్‌లను అనుమతించవద్దని,పోలింగ్ కేంద్రాల్లో గుర్తింపు కారులు లేకుండా అనుమతించవద్దని ఆయన తెలిపారు. శాంతియుతంగా ఏన్నికల నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డి.సి.పి. స్నేహ మెహ్రా,డి.ఆర్.ఓ. వెంకటాచారి, ఏ.ఆర్.ఓ.లు,ఏ.సి.పి.లు,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు - కె.వి.ఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు ఆయన ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శనివారం అయన వికారాబాద్ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోపాటు ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీ యాలకు పాల్ప డుతు న్నాడని ఆరోపిం చారు. ఆయన ఎన్ని కుట్రలు చేసినా చేవెళ్ల ప్రజలంతా కులమతాలకు అతీతంగా తనకి మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. తన పేరిట పదిమంది అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేయాలని చూస్తున్నాడని, రంజిత్ రెడ్డి కుట్రలను చేవెళ్ల ప్రజలు సమర్థవంతంగా తిప్పికొడతారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో 12 సీట్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన అన్నారు. వికారాబాద్ లో నిర్వహించిన అమిత్ షా సభ గ్రాండ్ సక్సెస్ అయిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మే 13న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈవీఎం మిషన్ పై 2వ స్థానంలో ఉన్న కమలం వువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఈ మీడియా సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, పలువురు బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేవీఆర్‌కు మద్దతు పలికిన ఆర్య వైశ్యులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. తాజా చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఆర్య వైశ్యులు ఆయనకు మద్దతు తెలిపారు. శేరిలింగంపల్లిలో నిర్వహించిన నియోజకవర్గ ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనంలో కేవీఆర్ సతీమణి కొండా సంగీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలికిన ఆర్య వైశ్య సంఘం నాయకులు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ లో భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలువునిచ్చారు. ప్రజలందరి మద్దతు చూస్తుంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డిగారి మెజారిటీ 3లక్షలు దాటుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృాఎద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## 'చామర్తి' ప్రచారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :గాంధీనగర్‌లో బీజేపీ ప్రచారం నిర్వహించింది. రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు, బీజేపీ నేత చామర్తి వాణీశ్వరశాస్త్రి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.కరపత్రాలను పంచారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని చామర్తి వాణీశ్వరశాస్త్రి పేర్కొన్నారు.

## బీజేపీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులు : కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులన్నారు కొండా సంగీతా రెడ్డి. శనివారం ఉదయం ఆమె రాజేందర్ధ్రనగర్ నియోజకవర్గంలో పర్యటించారు. నార్సింగ్ లోని ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు బీజేపీలో చేరారు. వారికి కొండా సంగీతా రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ చతురత, సాహసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృాఎషి చేసి దేశాభివృాఎద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిగారు బీజేపీ నాయకులు, కార్యకర్తల బలంతో విజయం సాదించబోతున్నారని, ఆయన గెలిచిన వెంటనే కార్యకర్తలకు మంచి సంక్షేమ పథకాలను అందిస్తారని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ధ్రనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా వైన్స్ దందా

## - కష్టమర్లకు బీర్లు ఇవ్వకుండా బెల్ట్ షాపులకే అందజేస్తున్న వైన్స్ దుకాణాల యాజమాన్యాలు

## - అధిక ధరలకు విక్రయిస్తున్న బెల్టు షాపులు - ఇబ్బందులు పడుతున్న మందుబాబులు

## - మామూళ్ల మత్తులో పడి పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మద్యం దుకాణాలలో కేసులకొద్దీ బీర్లు ఉన్న మందు బాబులకు బీర్లు కూలుగా లేవని పంపిస్తూ, బెల్ట్ షాపులతో వైన్ షాపుల యాజమాన్యాలు కుమ్మక్కై ఆ బీరు కేసులను బెల్ట్ మద్యం దుకాణ దారులకు అందజేస్తూ వారు ఎక్కువ ధరలకు విక్రయిస్తూ, వచ్చిన లాభాలను ఇరువురు గడిస్తూ, మందుబాబుల జేబులకు చిల్లులు పడేలా వ్యవహరిస్తూ మందు ప్రియుల ఖజానాను ఖాళీ చేస్తున్న వైనం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో మూడు మద్యం దుకాణాలు ఉండగా ఏ దుకాణంలో కస్టమర్లకు బీర్లు ఇవ్వడం లేదని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణం దగ్గరికి వెళ్లి బీర్లు అడిగినప్పుడు బీర్లు లేవని, గట్టిగా అడిగితే కూల్ లేవని కస్టమర్లను వెళ్ళగొడుతూ ఆయా గ్రామాలలోని బెల్టు దుకాణదారులకు మాత్రం యదేచ్ఛగా కేసులకు కేసులు బీర్లను విక్రయిస్తుండడంతో మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ దుకాణాలలో బీర్లు లేనప్పుడు బెల్ట్ దుకాణాలలో బీర్లు ఎన్ని కావాలంటే అన్ని ఎలా దొరుకుతున్నాయని, 150 రూపాయల బీరు బాటిల్ ను 220 నుండి 250 రూపాయల వరకు బెల్టు దుకాణదారులు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మద్యం,బీర్లు తక్కువ స్టాక్ ఉన్నాయనే ముసుగులో మద్యం బాబులను మభ్యపెడుతూ ఉన్న స్టాక్‌ను మొత్తం బెల్టు దుకాణదారులకు అందజేసి ఎక్కువ లాభాలను గడించే దిశగా మద్యం దుకాణాల యాజమాన్యాలు వ్యవహరిస్తుంటే మామూళ్ల మత్తులో మునిగితేలుతూ ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని మద్యం ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల నుండి ఇదే తీరు కొనసాగుతున్నా ఏ ఒక్కరోజు ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం దుకాణాలను తనిఖీ చేసింది లేదని, మద్యం బాబులకు న్యాయం చేసింది లేదని వారు వాపోతున్నారు. శనివారంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆదివారం, సోమవారం మద్యం దుకాణాల బందును ప్రభుత్వం ప్రకటించడంతో దుకాణాల ముందు కస్టమర్ల కంటే బెల్టు దుకాణాల నిర్వాహకులు బార్లు తీరివుండి తమకు కావలసిన సరుకులను అధిక మొత్తంలో కొనుగోలు చేసి తీసుకపోవడంతో వైన్స్ దుకాణాల ముందు జనాలు బారులు తీరి గొడవలకు దారి తీసినట్లు సమాచారం. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు మద్యం దుకా ణాల యాజమాన్యాలపై చర్యలు తీసుకొని మందుబాబులకు ఎమ్మార్పీ ధరలకే మద్యం, బీర్లు అందేలా చర్యలు తీసుకోవాలని, వారికి న్యాయం జరిగేలా చూడాలని మందుబాబులు అధికారులను కోరుతున్నారు.


# జాతీయ యోగాసన జడ్జెస్ ట్రయినింగ్ దినోత్సవం




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 4వ జాతీయ యోగాసనా జడ్జెస్ ట్రైనింగ్ ఏప్రిల్ 29 నుండి మే 3 వరకు నేతాజీ శుభాష్ నేషనల్ ఇనిస్ట్యూట్ అఫ్ స్పోర్ట్స్, పాటియాలా, పంజాబ్‌లో జరిగింది. ఈ ట్రైనింగ్ కి అన్ని రాష్ట్రాల మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 180 మంది జడ్జెస్ అటెండ్ అయ్యారు. తెలంగాణ నుండి 6 జడ్జెస్ ఇందులో ట్రైనింగ్ తీసుకోవడం జరిగింది. నల్గొండ జిల్లాకి చెందినా రాయనబోయిన శ్రీను లెవెల్ 2కి ట్రైనింగ్ పొందారు. యోగాసనా భారత్ జనరల్ సెక్రటరీ డా॥ జైదీప్ ఆర్య ఎన్ఎస్, ఎన్ఐఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినీత్ కుమార్ గెస్ట్ అటెండ్ అయ్యారు. రిసోర్స్ పర్సన్స్ సంజయ్ మల్పని, ఉమాంగ్, ఆర్తి పాల్, సి జయంతి, శ్రేయాస్ మార్కండేయ ట్రైనింగ్ నిర్వహించారు. ట్రైనింగ్ పొందిన జడ్జెస్ ని తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీధర్ రావు, సెక్రటరీ జనరల్ నందనం కృపాకర్ అభినందించారు.

### కళ్యాణం తంతులో

# మాంగళ్యధారణ చూపిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచ నారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవ మూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచ రాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టా మూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 37,92,008.

# జాగ్రత్తలు తీసుకుంటే క్షయ మహమ్మారిని అరికట్టవచ్చు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : సరేనా జాగ్రత్త చర్యలు తీసుకుంటే క్షయ మహమ్మారిని పూర్తిగా అరికట్ట వచ్చునని టీబీ నోడల్ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి టీబీ పరీక్షలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేగంగా బరువు తగ్గడం, రాత్రిపూట జ్వరం రావడం నెలల తరబడి దగ్గు తగ్గకపోవడం లాంటి లక్షణాలు ఉంటే డాక్టర్‌ని కలవాలని ఆయన సూచించారు. టీబీ ఉన్న వ్యక్తుల నుంచి వచ్చే తుప్పర్లను మరొకరు ముక్కు లేదా నోటి ద్వారా పీల్చితే క్షయ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆదిలోనే సరైన చికిత్స తీసుకుంటే అంతం చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. నిర్లక్ష్యమే అనేకమంది పాలిట శాపంగా మారుతుందన్నారు. ముందస్తుగా ఈ వ్యాధిని గుర్తిస్తే వైద్యులు ఇచ్చే మందులు, రోగనిరోధక శక్తి పెరగడానికి పౌష్టికాహారం తీసుకోవడం వలన త్వరగా నయం చేయవచ్చని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే శరీరంలోని ప్రతి అవయవం మీద ప్రభావం చూపి మరణానికి దారితీస్తుందని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య కుమారి, ఏఎన్ఎం ఫైమీన్, పద్మ, తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం లారీ పై రైస్ మిల్ యజమాని దాడి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధాన్యం లారీపై, డ్రైవర్, ఓనర్ పై రైస్ మిల్ యజమాని దాడి చేయడంతో పాటు లారీ అద్దాలను పగులగొట్టి ధ్వంసం చేసిన సంఘటన భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. లారీ డ్రైవర్ సందన రాజు, లారీ ఓనర్ రాఘవపురం నవీన్ తెలిపిన వివరాల ప్రకారం జూలూరు గ్రామానికి చెందిన వీరు అదే గ్రామానికి చెందిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి గురువారం ఉదయం దాన్యంలోడును నింపుకొని కేటాయించిన పిల్లాయిపల్లి గ్రామంలోని సాయి బాలాజీ రైస్ మిల్లు వద్దకు తీసుకెళ్లి సీరియల్‌లో పెట్టి రెండు రోజులు గడిచిందన్నారు. శనివారం తమ ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటారని ఎదురుచూస్తున్న నేపథ్యంలో పిలాయిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి తన సొంత లారీలను పెట్టి రైస్ మిల్ యజమాని ఏనుగు యాదిరెడ్డి దిగుమతి చేసుకుంటున్నాడు. తమ లారీలు సీరియల్‌లో ఉన్నామని తమ లారీ దిగుమతి చేసుకోవాలని డ్రైవర్ రాజు రైస్ మిల్ యజమానిని అడగగా దీనితో యజమాని వారిపై దురుసుగా అసభ్య పదజాలం ఉపయోగిస్తూ రాజును తిట్టిన సరే అని సరిపెట్టుకొని మళ్లీ సీరియల్‌లో తనదే వస్తుంది కదా అని ఊరుకోగా మరో లారీతో వచ్చి దీన్ని ధాన్యం దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నించడంతో ఆగ్రహించిన రాజు ఇదేమి అని ప్రశ్నించగా యాదిరెడ్డి తిట్టడంతో కోపంతో రాజు కాంట కు లారీఅడ్డంగా పెట్టడంతో అక్కడికి రైస్ మిల్లు యజమాని కొడుకు శేఖర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి విచక్షణ రైతంగా రాజు, నవీన్‌ని కట్టలతో కొట్టడమే కాకుండా లారీ అద్దాలు పగలగొట్టి ఎస్సీలని కించపరుస్తూ అసభ్యమైన పదజాలాన్ని ఉపయోగిస్తూ దాడి చేశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ అక్కడికి చేరుకుని పెద్దమనుషుల సమక్షంలో వారిని ప్రశ్నించగా అది వినకపోవడం, తిరిగి వారిపైనే తప్పుడు కేసు పెట్టాలని ప్రయత్నించడంతో దాంతో ఆగ్రహించిన డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ లారీల ఓనర్లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతో ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. దీంతో అక్కడికి చేరుకున్న స్థానిక ఎంపీపీ ఈ విషయంపై ఆరా తీయగా ఇది వినకపోగా తిరిగి వారిపై కేసు నమోదు చేయాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో లారీ ఓనర్స్ డ్రైవర్స్ వెళ్లి సదరు యజమాని వారి కొడుకుల పై ఎస్సీ ఎస్టీ కేసుతోపాటు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డికి ఫిర్యాదును చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక జూలూరు పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్ డ్రైవర్ ఓనర్లను పరామర్శించారు.